ఇవిఎంల భద్రతకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఇవిఎం, వివిప్యాట్‌ల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో భద్రపరిచిన ఇవిఎం, వివిప్యాట్‌లను ఆయన ఎన్నికల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి నెల ఇవిఎం, వివి ప్యాట్ గోదామును తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదికను అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి.సుభాష్, ఎన్నికల విభాగం ఉప తహశీల్దార్ శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి కటకట

- వారం రోజులుగా అందని తాగునీరు
-పట్టించుకోని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

గోదావరి చెంతనే ఉన్న పలు గ్రామాల్లో తాగునీటి సమస్య వర్షాకాలంలోనూ వేధిస్తుంది. తాజాగా కె.గంగవరం మండలంలోని వాసాలరేవు మత్స్యకార గ్రామంలో వారం రోజులుగా తాగునీరు అందక గ్రామస్తులు కటకటలాడుతున్నారు. తాగునీటిని సరఫరా చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా తాగునీరు అందకపోవడంతో 3 రోజుల క్రితం పంచాయతీ ద్వారా ఇంటికో బింది చొప్పున తాగునీటిని అందించి చేతులు దులుపుకున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల స్పందన ద్వారానే తాగునీటి కష్టాలు తప్పుతాయని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలో వాటర్ ట్యాంక్ ఉన్నా దానికి తాగునీరు సరఫరా చేయకపోవడం వల్లే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్తులు చెబుతున్నారు.

వృథాగా రక్షిత మంచినీటి పథకం

కె.గంగవరం మండలంలోని దంగేరు గ్రామంలో 2006లో అప్పటి మంత్రి గొల్లపల్లి సూర్యారావు, ఎంఎల్‌ఎ పిల్లి సుభాష్‌చంద్రబోస్ చొరవతో రూ.383 లక్షలతో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. దీని ద్వారా దంగేరు పరిసర గ్రామాలైన వాసాలరేవు, కుడుపూరు, బోది లంక, దరువు పేట, తాళ్లపూడు, దొంగలగూడెం, కోవూరు వారి పేట, బట్లపాలిక, రావిదొడ్డిపేట, పేకేరు గ్రామాలకు మంచినీటి సరఫరా చేయాల్సివుంది. ఇందుకోసం 7 ఎకరాలు చెరువు అభివృద్ధి చేసి ఒహెచ్‌ఆర్ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఇటీవల ఈ పథకం నిర్వాహణ సక్రమంగా లేకపోవడంతో నీటి సరఫరా కావడం లేదు. దంగేరు గ్రామంలోనే 2 రోజులుగా తాగునీరు అందడం లేదు. అది కూడా ఫిల్ట్రేషన్ లేకుండానే తాగునీరు అందుతోంది. దీని నిర్వాహణపై ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాలు ఆయా గ్రామాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వృథాగా ఉన్న రక్షిత మంచినీటి పథకం

తాగునీటి కోసం ఎదురుచూస్తున్న మహిళలు

పచ్చగా మారిపోయిన చెరువులో తాగునీరు

తాగునీరు లేక ఇబ్బందులు

వాసాలరేవులో వారం రోజులుగా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. అయినా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు స్పందించడం లేదు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ప్రజలకు తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలి.

- దోమ ఆదినారాయణ, గ్రామస్తుడు, వాసాలరేవు

పిల్లలతో తీవ్ర ఇక్కట్లు

తాగునీరు సరఫరా కాకపోవడంతో పిల్లలతో ఇక్కట్లను ఎదుర్కొంటున్నాము. పైప్ లైన్లు పాడయ్యాయని నిత్యం తాగునీటిని నిలిపివేస్తున్నారు. మంచినీటి ట్యాంక్ పంపిన అది ఇంటికి ఒక బింది నీళ్లు మాత్రమే ఇస్తున్నారు. ఇది దారుణం.

-లక్ష్మీ, గ్రామస్తురాలు, వాసాలరేవు

చెరువులో నీరు లేకపోవడమే సమస్య

దంగేరు రక్షిత మంచినీటి పథకంలో నిర్మించిన చెరువులో నీరు తగ్గిపోవడంతో తాగునీటి సమస్య ఉత్పన్నమైంది. సమస్యను ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాము. సమస్య పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. అంతవరకూ వాసాలరేవుకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నాము.

-కె.సత్యనారాయణ, కార్యదర్శి, దంగేరు పంచాయతీ

సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

వైద్య విద్య ప్రయివేటీకరణ తగదు

ప్రజాశక్తి - అమలాపురం

వైద్య విద్య ప్రయివేటీకరణ ఉపసంహరించుకోవాలని మెడికల్ కళాశాల ప్రయివేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం అమలాపురం కామనగరువు మెడికల్ కళాశాల వద్ద ధర్నా అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ నిశాంతికి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివిఎస్. సుబ్బారావు, దళిత శ్రీ శక్తి మహిళా సంఘం కొంకి రాజామణి, బిఎస్‌పి నాయకులు పొలమూరీ మోహన్‌బాబు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు అమలదాసు బాబురావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెడికల్ కళాశాలల పిపిపి విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగంలోనే వైద్య, విద్య, ప్రజారోగ్యం కొనసాగించాలని కోరారు. దేశంలో ఎక్కడ లేని విధంగా వైద్య విద్యను పిపిపి పద్ధతిలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని అన్నారు. విలువైన ప్రజాధనాన్ని ప్రయివేట్ సంస్థలకు అతి చౌకగా కట్టబెట్టేందుకేనని విమర్శించారు. పిపిపి విధానానికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు చేస్తున్న ఐక్య ఉద్యమాలకు రాజకీయపార్టీలు, మేథావులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం జాయింట్ కలెక్టర్ నిశాంతికి వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు టి.నాగవరలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సకిలే సూర్యనారాయణ, తాడి శ్రీరాంమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, జిల్లా ఉపాధ్యక్షులు బుంగ సత్యనారాయణ, అంగన్‌వాడీ సంఘం జిల్లా కోశాధికారి పి.అమూల్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మోహనరావు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు కె.ప్రణీత్‌సాయి, కె.శంకర్, శీలం వెంకటేష్, గంటి చిరంజీవి, ప్రజాసంఘాల నాయకులు ఎ.రవి, వై.రాజేష్, జివి.రమణ, గిడ్ల వెంకటేశ్వరరావు, మనోహర్, అమలదాసు బాబురావు, చెల్లింగి త్రిమూర్తులు, రమేష్‌కుమార్, హరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహనా కార్యక్రమాలు

ప్రజాశక్తి - అమలాపురం

జిఎస్‌టి తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాన్ని నెల రోజులపాటు నిర్వహించనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో వ్యాపార సంఘాల ప్రతినిధులు, అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిఎస్‌టి తగ్గింపు ఫలాల లబ్ధిని క్షేత్రస్థాయి వరకు చేర్చాలన్నారు. ఈ నెల 25 నుంచి అక్టోబర్ 19 వరకు ప్రచార కార్యక్రమాలు కొనసాగు తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ జగన్మోహన్‌రెడ్డి, జిల్లాస్థాయి అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

ప్రజాశక్తి - మామిడికుదురు

కార్యకర్తలకు అండగా ఉండేందుకే పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ రూపొందించారని మాజీ ఎంఎల్‌ఎ పాముల రాజేశ్వరిదేవి, పి గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాశర్లపూడిలో మొల్లేటి త్రిమూర్తులు స్వగృహం వద్ద మండల అధ్యక్షులు కొమ్ముల రాము అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని అమలు చేస్తూ వైసిపి నేతలను, కార్యకర్తలను, సానుభూతిపరులపై తప్పుడు కేసులు పెట్టి కూటమి ప్రభుత్వం వేధిస్తుందని అన్నారు. అధికారం ఉంది కదా అని అహంకారంతో విర్రవీగుతున్నారని, అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని కూటమినేతలు గ్రహించాలన్నారు. అనంతరం డిజిటల్ బుక్‌ను మాజీ ఎంఎల్‌ఎ రాజేశ్వరి దేవి ఆవిష్కరించారు ఈ సమావేశంలో నెల్లి దుర్గాప్రసాద్, చిక్కం బుజ్జిబాబు, తులా గోపాలకృష్ణ, జక్కంపూడి వాసు, గేడ్డం యేసుదాసు, జోగి రామకృష్ణ, మట్టపర్తి శివ, విప్పర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు

డిజిటల్ బుక్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంఎల్‌ఎ రాజేశ్వరిదేవి

నిలకడగా గోదావరి

ప్రజాశక్తి - ఆలమూరు, మామిడికుదురు, కొత్తపేట

గౌతమి గోదావరి ప్రవాహం నిలకడగా కొనసాగుతుంది. అయితే జొన్నాడ, బడుగువానిలంక పుష్కర్ ఘాట్లు నీటిలో ఉన్నాయి. లంక గ్రామాలైన జొన్నాడ, మూలస్థాన అగ్రహారం, చొప్పెల్ల, బడుగువానిలంక గోదావరి పరివాహక సమీప గ్రామాల్లో పంటలు పండించుకునే రైతులు పంట నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు. మూలస్థానం అగ్రహారం, తోకలంక కాజ్‌వే కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రత్యామ్నాయంగా అధికార యంత్రాంగం పడవలు ఏర్పాటు చేయడంతో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. అలాగే మామిడికుదురు మండలంలోని మూడు లంక గ్రామాల ప్రధాన ఆర్ అండ్ బి రహదారి అప్పనపల్లి కాజ్ వే పై రెండవ రోజైన సోమవారం వరద ప్రవహించింది. కాజ్ వే పై రెండు అడుగుల పైగా వరద నీరు ప్రవహిస్తుండడంతో బాల బాలాజీ దేవస్థానానికి వచ్చే యాత్రికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బాల బాలాజీ స్నానఘట్టం పూర్తిగా వరద నీట మునిగిపోయింది. స్నానఘట్టం వద్ద రక్షణగా తాడు తప్ప అక్కడ ఏర్పాట్లు లేవని యాత్రికులు విమర్శించారు. మరో రెండు రోజులు వరద ఉధృతి కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గత మూడు మాసాలనుంచి లంక గ్రామాలు వరద నీటిలో నానుతుండడంతో పశుగ్రాసం కొరత ఏర్పడి పాడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో గోదావరి వరద ప్రభావంతో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆర్‌డిఒ పి.శ్రీకర్ ఆదేశించారు. కాజ్ వేలు తెగినచోట పడవలు ఏర్పాటు చేశామని, పడవలపై రాకపోకలు సాగిస్తున్న వారికి లైఫ్ జాకెట్లు తప్పనిసరి అని అన్నారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, 8500238258 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మామిడికుదురులో రోడ్డు ప్రవహిస్తున్న గోదావరి

బంగారాన్ని విరాళంగా ఇచ్చిన జబర్దస్త్ వర్ష

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వేంకటేశ్వరస్వామికి జబర్దస్త్ హాస్యనటి వర్ష 4 గ్రాముల బంగారాన్ని విరాళంగా అందజేసింది. సోమవారం స్వామివారిని దర్శించుకున్న ఆమె 4 గ్రాముల బంగారాన్ని ఆలయ డిసి నల్లం సూర్యచక్రధరరావు సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు.

బంగారాన్ని పూజారికి అందిస్తున్న వర్ష

సఖినేటిపల్లి రేవులో పంటు నిలిపివేత

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

సఖినేటిపల్లి, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మధ్య ప్రతిరోజు నిర్వహించే పంటు రాకపోకలు రెండో రోజు నిలిచిపోయాయి. గోదావరి నది వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకుని ప్రయాణికుల భద్రత కోసం పంటు ప్రయాణ రాకపోకలను అధికారులు నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు దిండి - చించినాడ వారధిపై ప్రయాణాలు సాగించారు.

నిత్య అన్నదాన నిధికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి నిత్య అన్నదాన నిధికి చింతలపూడి గ్రామానికి చెందిన కొప్పుల దుర్గ శ్రీవెంకట కార్తీక్ కుటుంబం రూ.10,116 విరాళాన్ని అందించారు. తొలుత స్వామి వారిని వారు దర్శించుకున్నారు. దాతను శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి చిత్రపటాన్ని బహుకరించారు.

సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - కొత్తపేట, మామిడికుదురు

మండలంలోని మందపల్లిలో ఉన్న మందేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొని పిల్లలచే అక్షరాభ్యాసం నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డి.సురేష్‌బాబు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. అలాగే మామిడికుదురు మండలంలో మగటపల్లిలోని గాయత్రి త్రిశక్తి పీఠంలో చెరుకుమిల్లి లక్ష్మణశాస్త్రి, గోవింద వర్జుల రామశర్మ ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.

ఘనంగా వరల్డ్ హార్ట్ డే

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక ప్రాణ సూపర్ స్పెషాలిటీ క్లినిక్‌లో డాక్టర్ గొల్లపల్లి సజిత్‌కిషన్ ఆధ్వర్యంలో సోమవారం వరల్డ్ హార్ట్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సజిత్‌కిషన్ మాట్లాడుతూ ప్రతి ఏడాది 2 కోట్లకు పైగా ప్రజలు హృదయ సంబంధిత వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. మీ హృదయాన్ని ప్రత్యేక దృష్టితో చూడాలని, శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఇచ్చి వైద్య సేవలందించారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మండలంలో ఆదివారం రాత్రి వాహనాలను పోలీసులు తనిఖీలు చేశారు. ఇటీవల కాలంలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన తార్ గ్యాంగ్ దొంగలు జిల్లాలో ప్రవేశించారని ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నా హెచ్చరికల నేపథ్యంలో తనిఖీలు నిర్వహించిన్నట్లు ఎస్ఐ దుర్గాశ్రీనివాస్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నందిగం, సజ్జలను కలిసిన వైసిపి నాయకులు

అయినవిల్లి : మాజీ ఎంపి నందిగం సురేష్‌ను, సజ్జల రామకృష్ణారెడ్డిని ఉద్దాండరాయునిపాలెంలో వైసిపికి చెందిన పలువురు నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్రప్రదేశ్ బూత్ వింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి చెట్ల రామారావు, ఉప సర్పంచ్ ఉండ్రాజవరపు దుర్గారావు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొండేటి నాని, ఉప సర్పంచ్ ఎ.దుర్గారావు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

గడప గడపకూ భారత రాజ్యాంగం

ప్రజాశక్తి - ఐ పోలవరం

గడప గడపకు భారత రాజ్యాంగం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు రాజ్యంగ పరిరక్షణ సమితి నియోజకవర్గ కమిటీ ప్రకటించింది. సోమవారం మండలంలోని పశువుల్లంక పంచాయతీ పరిధిలోని పెదపేట గ్రామంలో భారత రాజ్యాంగంపై అవగాహన సదస్సు జరిగింది. తొలుత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యలమంచిలి సురేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో సమితి అధ్యక్షులు పెనుమాల సుధీర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, మహిళల హక్కులను రాజ్యాంగంలో పొందుపర్చారని అన్నారు. ఆ హక్కులను నిర్వీర్యం చేసేందుకు పాలకపక్షాలు కుట్రలు సాగిస్తున్నాయని తెలిపారు. ఆ హక్కులను కాపాడుకోవాలంటే రాజ్యాధికారాన్ని సాధించుకోవాల్సి వుందన్నారు. అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుంచే చినబాబు, వాకపల్లి వెంకటరమణ, జెవివి. సత్య నారాయణ, పాము అర్జునరావుపాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సమితి నేత సుధీర్

పట్టణ అభివృద్ధికి కృషి చేద్దాం: మంత్రి

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామని కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని సూచించారు. రాజకీయాలకతీతంగా వార్డులలో అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలు, వార్డుల్లో నెలకున్న పలు సమస్యలను పలువురు కౌన్సిలర్లు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి లబ్దిదారులకు పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కమిషనర్ రాజు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిల్ ఛైర్‌పర్సన్ శ్రీదేవి

కార్టూ'నిజం'



వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆలమూరు 'స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు సూచించారు. సోమవారం ఆలమూరు మండలంలోని మూలస్థానం అగ్రహారంలో సర్పంచ్ లంక వరప్రసాదరావు అధ్యక్షతన వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తొలుత క్యాన్సర్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. గర్భిణులకు సీమంతం చేసి పౌష్టికాహర కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గానుగుల చిన్న, సలాది జెపి, ఆకుల సత్యనారాయణ, వెత్సా సుబ్బారావు, దొంగ భాస్కరరావు, కామిరెడ్డి గాంధీ, కార్యదర్శి సిహెచ్.వీరమాత, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండలంలోని పడమర ఖండ్రిక సచివాలయం వద్ద నిర్వహించిన వైద్య శిబిరం సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగింది. జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్నకుమారి, ఎంపిటిసి సభ్యులు పెద్దిరెడ్డి చంద్రావతి, స్థానిక నాయకులు కొమ్మిశెట్టి సుబ్బారావు, సాకా శ్రీనివాస్, కొమ్మిశెట్టి రాంబాబు, కవల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సిహెచ్.నవీన్, వైద్య, అంగన్‌వాడీ, ఆశ సిబ్బంది పాల్గొన్నారు. **ఐ.పోలవరం** మండలంలోని కేశనకుర్రు పిహెచ్‌సి వద్ద వైద్య శిబిరం జరిగింది. హోమియో వైద్యులు రిషిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కలిదిండి అప్పలనరసింహారాజు ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, కిశోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి పిఎస్‌వి.రాజకుమార్, ఎంహెచ్‌ఇఒ వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకుడు కె.రమేష్, సిహెచ్‌ఒ సబ్బతి సాయివినూత, ఇతర సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలమూరులో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

తమ సమస్యను మీడియాకు వివరిస్తున్న బాధితులు

ఇరిగేషన్ యంత్రాంగంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - అమలాపురం

చెట్టు పట్టా లబ్దిదారులను ఇబ్బంది పెడుతున్న ఇరిగేషన్ యంత్రాంగంపై సంబంధిత బాధితులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్‌ఎస్‌లో ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామంలో కాలువ గట్టున పట్టాలున్న లబ్ధిదారులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్టాలున్న దిగుమర్తి రాజారావు, దువ్వ స్వామయ్య, గాలింకి నాగేశ్వరావు, గాలింకి సుబ్బారావు, సవరపు యేసేబు, రాయి నాగేశ్, పసలి సత్తయ్య, తానింక అమృతరావు కుటింబీకులు మాట్లాడుతూ చెట్టు పట్టాల ద్వారా తాము పెంచుకున్న చెట్లను సంరక్షించుకోనీకుండా స్థానిక రైతులు, ఇరిగేషన్ యంత్రాంగం కలిసి తమను అడ్డుకుంటున్నారని అన్నారు. పాడైయిన చెట్ల స్థానంలో కొత్త చెట్లను పాతుకోనీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున చెట్లను సంరక్షించుకొంటూ ఫల సాయం అనుభవించే హక్కును కాపాడాలని కలెక్టర్‌ను కోరారు.

నేరాలు ఘోరాలు

భవనం పైనుంచి జారి పడి కార్మికుడు మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

కూలి పనికి వెళ్లి పెయింటింగ్ పని చేస్తూ ప్రమాదవశాత్తు భవనం పైనుంచి జారిపడి పెయింటింగ్ కార్మికుడు అరవ అరుణ్ కుమార్(37) మృతి చెందాడు. సామర్లకోట పెన్షన్ లైన్‌కు చెందిన అరవ అరుణ్ కుమార్ సోమవారం జయలక్ష్మి థియేటర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న రెండంతస్తుల భవనానికి తాడుపై వేలాడుతూ పెయింట్లు వేస్తుండగా తాడు జారిపోవడంతో కిందపడగా తలకు బలమైన గాయాలయ్యాయి. దీంతో అతడిని సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. కార్మికుడు పెయింట్ వేస్తుండగా విద్యుత్ సర్వీస్ వైర్ తగలడంతో ప్రమాదవశాత్తు జారి పడినట్టు మరో కథనం వినిపిస్తోంది. నిరుపేద అయిన అరుణ్ కుమార్ కుటుంబానికి న్యాయం చెయ్యాలని భార్య, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు.

గంజాయి రవాణా కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-కాకినాడ

గంజాయి రవాణా కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్టు ఎస్‌పి బిందు మాధవ్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. విశాఖ నుంచి రాజమహేంద్రవరం వైపు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురిని కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.20 లక్షల విలువైన 350 గంజాయి ప్యాకెట్లు, రూ.10 లక్షల విలువైన ఇన్నోవా కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కేసులో ఏడుగురు ఉండగా ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తిని అరెస్ట్ చేశామన్నారు. మిగిలిన వారు ఇతర రాష్ట్రాలలో ఉన్నారని, ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి వారిని కూడా అరెస్టు చేస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణంలో శ్రీనివాసపురం పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి మోటార్ సైకిల్‌పై వెళుతున్న మట్టా ఆనంద్(30) అనే వ్యక్తిని కారు ఢీకొట్టడంతో దుర్మరణం పాలయ్యారు. శ్రీనివాసపురం టౌన్‌లో నుంచి మోటార్ సైకిల్‌పై రోడ్డుపైకి వస్తున్న సమయంలో కారు ఢీకొట్టింది. తీవ్ర గాయాలు పాలైన అతన్ని స్థానికులు అంబులెన్స్‌లో రాజమహేంద్రవరంలో ప్రయివేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పట్టణ సిఐ పి.విశ్వం తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఆయన తెలిపారు

దాడి కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం వద్ద ఒక వ్యక్తిపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసిన సంఘటనలో ఇద్దరిని అరెస్టు చేసినట్టు సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. ఆ ప్రకటనలో ఈ నెల 22న ఉదయం శ్రీపాద శ్రీ వల్లభ గుడి వద్ద ఆటో స్టాండ్‌లోని ఆటో డ్రైవర్ల సభ్యత్వం విషయంలో దవులూరి గంగరాజుపై దవులూరి లచ్చబాబు, దవులూరి రాంబాబు, అతని కుమారుడు కలిసి దాడి చేశారు. ఈ సంఘటనపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కేసులో ముగ్గురినీ అరెస్టు చేసి కోర్ట్‌లో హాజరు పరిచినట్టు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బండారు

ఆసుపత్రిలో మెరుగైన సేవలు అవసరం

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం అవసరమని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ప్రకారం రూ.5 లక్షలతో డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపర్చడంతోపాటు, పారిశుధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ.10 లక్షల వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిని నిర్లక్ష్యం చేయడంతో రోగుల సంఖ్య తగ్గిపోయిందన్నారు. ఏరియా ఆసుపత్రిగా ఉన్న కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్‌సి ఆసుపత్రిగా మార్చారని, దానిని తిరిగి ఏరియా ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉందని త్వరలోనే పూర్తిస్థాయిలో డాక్టర్లను నియమించడం జరుగుతుందని వివరించారు. రోగులకు మెరుగైన సేవలందించి ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కంఠంశెట్టి శ్రీనివాస్, పల్లికొండ సుధీర్, చిట్టూరి లక్ష్మీ తోపాటు, బూసి జయలక్ష్మి, ముత్యాల బాబ్జి, ధర్నాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఎన్‌సిసితో క్రమశిక్షణ

ప్రజాశక్తి - రాజానగరం

యువతను క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా, బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సిసి కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండలంలో దివాన్ చెరువు శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో నిర్వహిస్తున్న ఎన్‌సిసి జాతీయ సమైక్యత శిబిరానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి జాతీయ సమైక్యతను పెంపొందించుకొని సోదర భావంతో మెలగాలని కేడెట్లకు సూచించారు. దేశంలోని అన్ని ప్రాంతాలు, విభిన్న సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిలో విద్యార్థులు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ తదితర దేశరక్షణకు సంబంధించిన సర్వీస్ లలో శిక్షణ అందజేస్తుందన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిం చిన పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆర్ఒ మాధవి, డ్వామా పీడీ మధు సూదన్, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీలతో కలిసి కలెక్టర్ సుమారు 162 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారులతో స్వయంగా మాట్లాడి పరిష్కార మార్గాలు చూపాలని, మన దగ్గరకు వచ్చిన ఫిర్యాదుదారులతో ఆప్యా యతతో పలకరించి వారి సమస్యలను విని చక్కని పరిష్కారం చూపాలన్నారు. క్షేత్రస్థాయిలో అర్జీదారుల తో స్వయంగా మాట్లాడి నాణ్య మైన పరిష్కారాన్ని చూపాలన్నారు. ఏ శాఖకు వచ్చిన అర్జీలు ఆయా శాఖ వారు మాత్రమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీని ఒక ఛాలెంజీగా తీసుకుని పరిష్కారం చేస్తే జూనియర్ అధికారులకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తారని అన్నారు. సమర్థవంతమైన పరిష్కారం నూటికి నూరు శాతం చూపుతూ ప్రభుత్వ పనితీరు పట్ల అర్జీదారులలో విశ్వసనీయతను

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, జెసి నిసాంతి

పెంపొందించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సంబంధిత అధి కారులు, శాఖలకు చేరవేస్తూ, చర్యలు తీసుకునే విధా నంలో పిజిఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుం దన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు వ్యవహరించాలని, ప్రతి అర్జీకి సరైన ఎండార్స్మెంట్ ఇస్తూ అర్జీని ముగించాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లాస్థాయి అధి కారులు, కలెక్టరేట్‌కు చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్యప్రకాష్ విమర్శించారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్‌లో నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.1500 వంటి హామీలను అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తియినా అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. అందుకే డిజిటల్ బుక్‌ను తమ అధినేత జగన్ తీసుకొచ్చారని, క్యూఆర్ కోడ్ ఉపయో గించి డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా డిజిటల్ బుక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, మహిళా విభాగం నాయకులు ఎల్లమెల్లి సతీష్‌కుమారి, కాజులూరు జడ్‌పిటిసి వనుం వెంకటసుబ్బారావు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

దేవస్థానం పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మండలంలోని మురమళ్ళలో ఉన్న వీరేశ్వరస్వామి ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొని ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, 11 మంది పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, పాలకవర్గసభ్యులు పెద్దింటి మారుతి శ్రీవాణి, పెన్మత్స రామరాజు, త్సవటపల్లి నాగేంద్రరావు, కర్రి చంద్రశేఖర్, విత్తనాల సత్యనారాయణ, గంగుల జయలక్ష్మీ, గొల్లవిల్లి సునీత, పాటి సీతామహాలక్ష్మీ, మద్దాల వెంకటేశ్వరరావు, ఎక్స్ ఎఫిషియోగా పేటేటి

ప్రమాణం చేస్తున్న నూతన పాలకవర్గం

వీరవెంకట సుబ్బారావులతోపాటు, మాజీ ఛైర్మన్‌లు, ధర్మకర్త మండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నైపుణ్యతను సాధించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

హైస్కూల్‌లోనే ఒకేషనల్ కోర్సుల్లో శిక్షణ తీసుకోవడం ద్వారా నైపుణ్యతను సాధించాలని సమగ్ర శిక్ష జిసిడిఒ ఎంఎకె.భీమారావు అన్నారు. సోమవారం మండలంలోని చెముడులంక జడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు అగ్రికల్చరల్, ఫుడ్ ప్రాసెసింగ్ విభాగాలలో ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని మడికి, చెముడులంక, బడుగువానిలంక గ్రామాల పరిధిలో ఎరువులు, పురుగు మందుల షాపులు, నర్సరీలలో శిక్షణ తీసుకుంటున్న విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే రాజమహేంద్రవరం బోజీ నేతి మిఠాయి, రావులపాలెం బేకరీలలను పరిశీలించి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు

నర్సరీలో మొక్కల పెంపకాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

భీమారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి.శివరాంకుమార్, ఒకేషనల్ కోఆర్డినేటర్ కె.రమేష్, ట్రైనర్లు వి.సూర్యకిరణ్, కె.శ్రావణి పాల్గొన్నారు.

కళాశాల ఆస్తుల ఆక్రమణపై నిగ్గుతేల్చాలి

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆస్తుల ఆక్రమణపై నిగ్గుతేల్చాలని పటేల్‌ఖానా వెంకటసుబ్బారావు డిమాండ్ చేశారు. పెదపళ్లకు చెందిన తత తాతలు పటేల్ ఖానా వెంకట సుబ్బారావు, వెంకటరామస్వామి సుమారు 12ఎకరాల భూమిని 1915లో కళాశాలకు దానం చేశారన్నారు. ఇప్పుడు ఆ భూమిలో ఎంతవరకూ మిగిలి ఉందో వివరాలు ఇవ్వాలని కోరుతూ ఆర్‌టిఐకు దరఖాస్తు చేశానని ఆయన తెలిపారు. జూనియర్ కళాశాల భూభాగాన్ని కొంత మంది ఆక్రమించుకుని తప్పుడు పట్టాలు పొందారని ఆయన తెలిపారు. తమ తాతల ఆశయాన్ని నెరవేర్చేలా భూములన్నీ కళాశాల సంరక్షకుడు ప్రిన్సిపల్ ఆధీనంలో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాన్ని ఎసిబి, సిబిఐ, సిఐడి, లోకాయుక్త దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసమే పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే పిజిఆర్ఎస్‌ను నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి రాహుల్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి వినతులను ఎస్‌పి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అర్జీదారులతో ముఖాముఖీగా మాట్లాడి సమస్యలను సావధానంగా విన్నారు. సంబంధిత సమస్యలను చట్ట పరిధిలో పరిశీలించి

అర్జీదారుతో మాట్లాడుతున్న ఎస్‌పి రాహుల్

పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు

మెరుగైన సేవలు అందించేందుకు కృషి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సొసైటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని కొత్తలంక పిఎసిఎస్ ఛైర్మన్ పెద్దిరెడ్డి సత్యగోపాలకృష్ణ అన్నారు. సోమవారం సొసైటీ పాలకవర్గ సమావేశం గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఎరువుల కొరతను దృష్టిలో ఉంచుకుని రాబోయే సీజన్‌లో ఆ పరిస్థితి తలెత్తకుండా ముందస్తుగా జాగ్రతలు పాటించాలని సిబ్బందికి సూచించారు. గడువు దాటిన బకాయిలను చెల్లించి, సంఘ అభివృద్ధికి సహరించాలని కోరారు. ఈ సమావేశంలో బొక్కా అర్జునరావు, పెన్నాడ రామకృష్ణ, సంగ బాబులు, గుత్తుల మల్లిఖార్జునరావు, పొత్తూరి మల్లిఖార్జున వర్మ, తొలేటి రాంబాబు, గేదెల రఘునాథబాబు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు మంత్రి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అనారోగ్యంతో బాధ పడుతున్న ఇద్దరి బాదితులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సాయాన్ని అందించారు. సోమవారం మండలంలోని శీలంవారి సావరం గ్రామానికి చెందిన శ్రీనివాస్ మాణిక్యంకు రూ.20 వేలు, ద్రాక్షారామ భీమేశ్వరుని

ఆర్థిక సాయాన్ని అందిస్తున్న మంత్రి సుభాష్

ఆలయ పురోహితులు కావులూరి సీతారాంకు రూ.10 వేలు చొప్పున అందజేశారు. ఆయా కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

డిఎస్‌సి విజేతను అభినందించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మండలంలోని మోరి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కడలి వెంకటరత్నం కుమారుడు కడలి రాజ్‌కిరణ్ డిఎస్‌సిలో విజేతగా నిలిచిన సందర్భంగా ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అభినందించారు. సోమవారం రాజ్‌కిరణ్‌ను ఆయన శాలువాతో సత్కరించారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సచివాలయ ఉద్యోగులు

సమస్యల పరిష్కారం కోరుతూ వినతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సచివాలయ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోరుతూ సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు శివ అధ్వర్యంలో నగర పంచాయతీ కమిషనర్ రవివర్మకు వినతిపత్రం అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో శివ మాట్లాడుతూ జాబ్ చార్ట్ ప్రకారమే విధులు కేటాయించాలని, ఇంటింటి సర్వే బాధ్యతలను 50 నుండి 250 ఇళ్ళకి పెంపును ఉపసంహరించుకోవాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు, 9 నెలల ప్రొబేషన్ కాలం బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ పరిధిలోని 6 వార్డు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై అసహనం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వార్డులలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదంటూ అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం ఛైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. వార్డులలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయని, ఎక్కడ బ్లీచింగ్ కానీ, దోమల నిర్మూలనకు ఫాగింగ్ చర్యలు శూన్యమని విమర్శలు చేశారు. దీనిపై ఛైర్మన్ కల్పించుకుని తక్షణమే సెప్టిక్ ట్యాంక్ యజమానులకు నోటీసులు జారీ చేసి, ఇకపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశాల జారీ చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. 17వ వార్డు కౌన్సిలర్ బొంతు సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 7వ వార్డు అగ్రహారంలో అనధికార లే అవుట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై కౌన్సిలర్ గంజా శ్రీనివాసరావు మండిపడ్డారు. 19వ వార్డు కౌన్సిలర్ సౌజన్య నగర పంచాయతీలో అనధికార వెంచర్లు విచ్చలవిడిగా వెలుస్తున్నా అధికారులలో చలనం ఉండటం లేదన్నారు. 10వ వార్డులో ఎక్స్ సర్వీస్‌మెన్ ఇంటికి పన్ను మినహాయింపు కోరుతూ ప్రవేశ పెట్టిన అంశాన్ని ఫ్లోర్ లీడర్ బాలకృష్ణ వ్యతిరేకించారు. ఆ ఇంటిని ఏవిధమైన అనుమతి లేకుండా నిర్మించారని అజెండా నుంచి తప్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

అయినవిల్లి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఎంపిడిఒ వాణికుమారి బేహర అధ్యక్షతన జరిగిన సదస్సులో అంబాజీపేట ఎఎంసి ఛైర్మన్ చిట్టూరి.శ్రీనివాసరావు పాల్గొని పన్ను తగ్గింపు విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఎపిఎం ఎం.వెంకటేశ్వరరావు, ఎంఇఒ ఎం. శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు శ్యామ్, కార్యాలయ ఎఒ పిఎల్‌కె.కుమారి, తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ డి.కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిఎస్‌టి తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లా బాపండి, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, సహకార సొసైటీల అధ్యక్షులు మంచెం బాలకృష్ణ, చిక్కం

ముమ్మిడివరంలో మాట్లాడుతున్న ఎఎంసి ఛైర్మన్ లక్ష్మి

ఉప్పలగుప్తంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ కృష్ణ

ఉమేష్, ఎఎంసి మాజీ ఛైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన సదస్సు నిర్వమించారు. ఈ సదస్సులో ఎంపిడిఒ భవాని, ఎఎంసి ఛైర్‌పర్సన్ పెనుమాల లక్ష్మి, ఎంపిపి కుసుమ వనజకుమారి మాట్లాడారు. అనంతరం అవగాహన కల్పింస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరం ఎస్ఐ చైతన్యకుమార్, డిప్యూటీ ఎంపిడిఒ అడబాల శ్రీనివాసరావు, కూటమి నాయకులు జాలెం శ్రీనివాస రాజా, మెండా ఆదినారాయణ, ఎంపిటిసిలు కొమ్ముల జంగమయ్య, నామన వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు. **కొత్తపేట** జిఎస్‌టి తగ్గింపుపై చేపడుతున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పోస్టర్‌ను ఆవిష్కరించారు. సోమవారం వాడపాలెంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిఎస్‌టి తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు భారీగా ఊరట కలగనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేనేత కార్మికుల దీక్ష

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల కోసం చేనేత కార్మికులు చేపట్టిన రిలే నిరహారదీక్ష సోమవారం నాటికి రెండో రోజుకు చేరింది. అంగరలోని గణపతి చేనేత సహకార సొసైటీ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు శలా లోకేశ్వరరావు, శలా కోటేశ్వరరావు మాట్లాడారు. తక్షణమే ప్రభుత్వం నుంచి సొసైటీకి రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకులు దీక్షకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సంఘీయులు

దీక్ష చేస్తున్న చేనేత కార్మికులు

మత్స వీరగణేశ్వరరావు, శలా వీర్రాజు, తేలు సత్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడు వీరభద్రరావును సత్కరిస్తున్న సంఘీయులు

ఎల్ఐసి ఎఒఐ అధ్యక్షునికి సత్కారం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎల్ఐసి ఏజెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా(ఎఒఐ) యూనియన్ రాజమండ్రి డివిజన్ అధ్యక్షునిగా ఎన్నికైన సానబోయిన వీరభద్రరావును ఘనంగా సత్కరించారు. సోమవారం అమలాపురం బ్రాంచ్‌లో యూనియన్ సెక్రటరీ జి.వినాయకరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ మంజునాథ్ ,జోనల్ కమిటీ ప్రధాన కార్యదర్శి పిఎల్.నరసింహారావు, స్టేట్ ప్రెసిడెంట్ టి.కోటేశ్వరరావు, స్టేట్ ప్రధాన కార్యదర్శి జి.రవి కిషోర్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మధుబాబు, క్లాస్ వన్ ఆఫీసర్ శేషగిరి, యూనియన్ నాయకులు డి.శివస్వామి, ఎఎన్.కుమార్, కె.వీరాస్వామి, ఎండిఎస్ గౌడ్, బి.గోవిందశెట్టి, ఎస్.లంకేష్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, PITHAPURAM
E.A.No.83/2025 in E.P.No.58/2019 in O.S.No.79/2006

Between:
Sri Surya Chandra Chits & Trading Company, rep. by its Managing Partner **Lokareddy Venkanna Dora**, Pithapuram ...Petitioner/DHr
and
Kurakula Vasantha Rayudu and 4 others ...Respondents/JDrs
To:
R4: Kalapu Srinivas, S/o. Ramalinga Swami, Typist, O/o. Executive Engineer, Y.I. Division, Peddapuram, Kakinada District.
R5: Nittala Chandra Sekhar, S/o. Ramakrishna Rao, Telugu Pandit, M.P.U.P. School, Katravulapalli, Jaggampeta Mandal, Kakinada District.

పై నెంబరు పిటిషన్ అమలుగ్రంథములో 4వ మరియు 5వ Respondents/JDRs అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**06-10-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ అమలుగ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

దాసరి రమేష్‌బాబు
అడ్వకేట్, డో.నెం.6-4-56/జి1, లయన్స్ క్లబ్ దగ్గర
పిఠాపురం, సెల్: 8247063244

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కాకినాడ
E.P.No.117/2024 in O.S.No.983/2019

Between:
పసుపులేటి జయలక్ష్మీ ...డిక్రీ హోల్డర్/వాది
And
1.పుప్పాల మంగాయమ్మ
2.పుప్పాల మదనబాబు
3.మార్ని అపర్ణ ...JDrs/Defendants

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తము JDrs తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షములో **ది.15-10-2025**వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరములు

కాకినాడ జిల్లా, కాకినాడ తాలూకా సామర్లకోట స.బు.డి. జగ్గమ్మ గారి పేట శివారు హుస్సేన్‌పురం గ్రామ పంచాయతీలోని, హుస్సేనుపురం గ్రామములోని సర్వేనెం.132/1లోని, డోరునెం.2/96 గల ప్రస్తుతము డోరునెం.2-30రు గల ఇంటిని పడగొట్టి దాని ఖాళీ స్థలమునకు హద్దులు కొలతలు :
తూర్పు : రాజవీధి అ 26 లు
దక్షిణం : పుప్పాల వీర్రాజు ఇల్లు అ 97 లు
పడమర: మట్టపల్లి వారి భూమి అ 31 లు
ఉత్తరము: పుప్పాల రామమూర్తి గారి ఇల్లు అ 110 లు
పై హద్దుల మధ్య చ.గ.330ల ఖాళీ స్థలము వాటి యొక్క ఈజుమెంటరీ హక్కులు
DHr విలువ : రూ.10,00,000/-లు
అమీనా విలువ : రూ.22,34,375/-లు
మార్కెట్ విలువ : రూ.8,25,000/-
JDrs Value - Not given
(శ్రీకోర్టు వారి అనుమతితో)

పి.సూర్యనారాయణమూర్తి, అడ్వకేట్,
కాకినాడ సెల్: 9885665808,
తేది.29-9-2025 రాజమండ్రి.

CHANGE OF NAME

I, PALLA NOOKANAIDU, S/o MUNESWARARAO, Resident of D.No. 4-45, Dabbaladibba Street, Kattamuru (v), Peddapuram (M), Kakinada District, Andhra Pradesh. I have changed my name from **PALLA NOOKANAIDU** (Old Name) to **PALLA SAI VINAY CHARAN** (New Name). Henceforth I will be called as **PALLA SAI VINAY CHARAN** for all Purposes.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ పిఠాపురం పట్టణమునకు చెందిన పెండ్యాల వెంకట సాయిరాం తండ్రి:గోపాలకృష్ణ అను వారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా
ది.20-09-2025వ తేదీన సామర్లకోట నుండి పిఠాపురం వచ్చుటకు సామర్లకోటలో షేర్ ఆటోలో ప్రయాణిస్తుండగా నా క్లయింట్ ఆధార్‌కార్డు మరియు దస్తావేజు **(నెం.5999/2019)** స్వాధీన క్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఒరిజినల్ దస్తవేజు నల్లని క్యాష్‌బ్యాగ్‌లో పెట్టి పొరబాటున ఆటోలో వదిలివేసినాడు. తదుపరి పిఠాపురం మరియు సామర్లకోటలో వాకబు చేసినప్పటికీ కూడా కనపించియుండలేదు. కావున సదరు పత్రములు ఎవరికైనా దొరికిన యెడల పిఠాపురంలో ఈ క్రింది పేర్కొన్న చిరునామా నందు అందజేసినచో తగిన పారితోషకం ఇవ్వబడును.

బి.వి.వి.ఎస్.ఎన్.రాజు
పిఠాపురం అడ్వకేట్,పిఠాపురం
ది.26-09-2025 సెల్.8897698128